# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 15-04-2025** **సమయం : 6.45 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. **కేంద్ర ప్రభుత్వ విధానాలు అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాలకు అనుగుణంగా ఉంటాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు.**
2. **విజన్ 2047 ద్వారా స్వర్ణాంధ్రప్రదేశ్ సాధన కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు.**
3. **భూవివాదాలు లేని తెలంగాణా లక్ష్యంగా భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి వెల్లడించారు.**
4. **ఆంధ్రప్రదేశ్‌లోని బాణసంచా దుకాణాలపై అధ్యయనం చేస్తున్నామని హోం శాఖ మంత్రి వి.అనిత తెలిపారు.**
5. **తెలంగాణ కాంగ్రెస్ శాసనసభాపక్ష సమావేశం ఈ ఉదయం హైదరాబాద్‌లో జరగనుంది.**

==========================

కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలు, రూపొందించే విధానాలు అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాలకు అనుగుణంగా ఉంటాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. హర్యాణాలోని హిసార్‌లో బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా అనేక అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధానమంత్రి నిన్న ప్రారంభించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ప్రధానమంత్రి ప్రసంగిస్తూ, వెనుకబడిన వర్గాల సాధికారతే లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు. వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా హర్యానా రాష్ట్రం చిత్తశుద్ధితో పని చేస్తోందని తెలియజేస్తూ,

వాయిస్ ..20 సెకన్లు

---------------------------

విజన్ 2047 ద్వారా స్వర్ణాంధ్రప్రదేశ్ సాధన కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. గుంటూరు జిల్లా తాడికొండ మండలం పొన్నెకల్లులో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ముఖ్యమంత్రి నిన్న పాల్గొన్నారు. అనంతరం ప్రజా వేదిక సభలో చంద్రబాబు నాయుడు మాట్లాడారు. కుల వివక్షకు వ్యతిరేకంగా అంబేద్కర్ పోరాడి... రాజ్యాంగంలో హక్కులను పొందుపరిచారని ముఖ్యమంత్రి పేర్కొంటూ..

వాయిస్.. 25 సెకన్లు

---------------------------

ఎన్టీఆర్ జిల్లాలో మూలపాడు సమీపంలో క్రీడానగరం నిర్మించనున్నామని ఆంధ్రప్రదేశ్ పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ తెలిపారు. జిల్లాలోని ఇబ్రహీపట్నం గ్రామీణ మండల పరిధిలోని చినలంక, తాటికొండ, పెదలంక భూములను మంత్రి నిన్న పరిశీలించారు. అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ, క్రీడానగరం అభివృద్ధికి నదీ ప్రవాహానికి ఆటంకం లేకుండా మెరక భూములను ఎంపిక చేయన్నామని చెప్పారు. కృష్ణా నది లంక భూముల్లో 2 వేల ఎకరాల్లో క్రీడానగరాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్, జలవనరుల శాఖ అధికారులు, ఇతర అధికారులతో ఒక కమిటీని ఏర్పాటు చేస్తున్నామని ఆ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని మంత్రి వివరించారు.

---------------------------

భూవివాదాలు లేని తెలంగాణా లక్ష్యంగా భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'భూభారతి' పోర్టల్‌ను ముఖ్యమంత్రి నిన్న హైదరాబాద్‌లోని శిల్పకళావేదికలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సమస్యలకు భూభారతి శాశ్వత పరిష్కారం చూపుతుందని అన్నారు. ఆధార్ తరహాలో.. ప్రతి భూమికి భూధార్‌ను అందుబాటులోకి తెస్తామని ముఖ్యమంత్రి పేర్కొంటూ,

వాయిస్..31 సెకన్లు

---------------------------

ఆంధ్రప్రదేశ్‌లోని వైయస్సార్ కడప జిల్లా ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు చక్రస్నానంతో నిన్న శాస్త్రోక్తంగా ముగిసాయి. ఆలయ సమీపంలోని పుష్కరిణిలో చక్రస్నాన ఘట్టాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఉత్సవమూర్తులకుగా స్నపన తిరుమంజనం, చక్రత్తల్వార్‌కు అభిషేకాలు చేశారు. అనంతరం వేదమంత్రోచ్చారణల మధ్య చక్రస్నానం నిర్వహించారు. రాత్రి ధ్వజావరోహణ ఘట్టం నిర్వహించి గరుడ పటాన్ని అవనతం చేయడంతో శ్రీ కోదండరాముడి బ్రహ్మోత్సవాలు ముగిశాయని అర్చకులు తెలిపారు.

---------------------------

ఆంధ్రప్రదేశ్‌లోని బాణసంచా దుకాణాలపై అధ్యయనం చేస్తున్నామని హోంశాఖ మంత్రి వి.అనిత తెలిపారు. అనకాపల్లి జిల్లాలో బాణసంచా ప్రమాదంపై మంత్రి నిన్న సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ,. బాణసంచా ప్రమాద ఘటనపై విచారణ కమిటీ నివేదిక ప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు. మృతుల కుటుంబాల ఒక్కొంటికి 15 లక్షల రూపాయలు, క్షతగాత్రులకు లక్ష రూపాయల చొప్పున పరిహారం ఇస్తామని మంత్రి తెలియజేస్తూ..

వాయిస్ ..34 సెకన్లు

---------------------------

తెలంగాణ కాంగ్రెస్ శాసనసభాపక్ష సమావేశం – సీఎల్పీ ఈ రోజు జరగనుంది. శంషాబాద్‌లో ఉదయం 11 గంటలకు ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఈ సీఎల్పీ సమావేశం జరగనుంది. ఇందులో నాలుగు

అంశాలపై ప్రధానంగా భూ భారతి, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, ఎస్సీ-ఎస్టీ వర్గీకరణపై చర్చించే అవకాశం ఉందని పార్టీ వర్గాలు తెలిపాయి. ఈమేరకు పార్టీ శాసనసభ్యులు, శాసన మండలి సభ్యులకు ప్రభుత్వ విప్ సమాచారం అందజేశారు.

---------------------------

రాష్ట్ర అభివృద్ధికి, కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తోందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు. చిత్తూరు రైల్వే స్టేషన్‌ను ఆయన నిన్న సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని రైల్వే అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎం.పీ పాత్రికేయులతో మాట్లాడుతూ, తిరుపతి- కాట్పాడి రైల్వే లైన్ డబ్లింగ్ వల్ల చిత్తూరు పార్లమెంట్ అభివృద్ధి వేగవంతమవుతుందని అన్నారు.మరో రెండేళ్ళలో పనులు పూర్తి అవుతాయని దీని వల్ల వాణిజ్య అవకాశాలు మెరుగవుతాయని తెలిపారు.

---------------------------

ఆంధ్రప్రదేశ్‌లో రానున్న మూడు రోజులు ఈదురు గాలులు, ఉరుములలతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని అమరావతి వాతావరణ కేంద్ర అధికారి జి.లక్ష్మీ తెలియజేస్తూ,

వాయిస్ 34 సెకన్లు

మరోవైపు.. తెలంగాణాలోనూ ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది.

---------------------------

సుప్రీంకోర్టు తీర్పు అనంతరం ఎస్సీ వర్గీకరణను అమలు చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని జల వనరుల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన జీవోని మంత్రి నిన్న విడుదల చేశారు. అనంతరం ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, వర్గీకరణపై మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసి విస్తృతంగా అధ్యయనం చేశామని చెప్పారు.

=====================